అధికారులను ప్రశ్నించిన నువ్వలరేవు గ్రామస్తులు

నిర్వాసితుల నుండి వివిధ పత్రాలు వసూలు చేయడంపై అభ్యంతరాలు

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : మండలం నువ్వలరేవు గ్రామం ఉప్పుటేరు వంతెన నిర్వాసితులకు ఇళ్ళ స్థలాలు మంజూరు, పరిహారం అందించిన తరువాతనే ఇళ్లు తొలగింపు ప్రక్రియ చేపట్టాలని నిర్వాసితులుతో ఐ పాటు నువ్వలదేవ గ్రామస్తులు స్పష్టం చేసారు. రహస్యంగా నిర్వాసితులు నిర్వాసితులు నుండి విందు పత్రాలు వసూలు చేయడంపై అంతరులను ప్రశ్నించారు. దీనికి సంబందించి గ్రామస్తులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. టిడిపి ప్రభుత్వ హయాంలో నువ్వలరేవు ఉప్పుటేరుపై సుమారు 30 కోట్లతో వంతెన నిర్మాణం చేపట్టారు. అయితే వంతెన పూర్తయినా వంతెన నుండి ఆర?ండ్ రోడ్డు వరకు రోడ్డు నిర్మాణ పనులు నిలిచిపోయాయి. తరువాత వచ్చిన వైసిపి ప్రభుత్వం రోడ్డు నిర్మాణానికి చర్యలు ప్రారంబించింది. అందుకు 104 ఇళ్లు తొలగింపు చేయాలని నిర్ణయించారు అందకు అధికారులు తొలగించే ఇళ్లు, దుఖాణాలు గుర్తింపు చేపట్టారు. గానీ తమకు గ్రామంలో ఇళ్ళు స్థలం మంజూరుతో పాటు పరిహారం అందించిన తరువాతనే ఇళ్ళు తొలగించాలని గ్రామస్తులు అధికారలకు స్పష్టం చేసారు. ఈ క్రమంలో అధికారులు, నాయకులు పలు దపాలుగా గ్రామస్తులతో చర్చలు జరిపినా వారు అందుకు అంగీకరించలేదు. గ్రామానికి సమీపంలో ఉన్న స్థలం పరిశీలన చేసినా ఇదిగో%ఛీ% అదిగో అంటూ అధికారులు కాలయాపన చేయడంతో గ్రామస్తులు అధికారుల మాటలను విస్వసించని పరిస్థితి నెలకొంది. అధికారులు చూపించిన స్థలం సిఆర్ఆడ్ పరిధిలో ఉన్నందున తమకు పూరి స్థాయి ఇళ్లపట్టాలు చేతికి అందితేనే ఇళ్ళుతొలగింపుకు సమ్మతిస్తామని పేర్కొన్నారు. ఈ క్రమంలో గత రెండురోజులులగా గ్రామంలోని వాలంటీరులు సహాయంతో సచివాలయ అధికారులు కొంతమంది లబ్దిదారుల యొక్క ఆధార్, రేషన్, బ్యాంకు అకౌంటు జిరాక్ష లు వసూలు చేసిన విషయం తెలుసుకున్న మిగిలిన లబ్దిదారులు, గ్రామస్తులు శనివారం సచివాలయం వద్దకు చేరుకొని పంచాయితీ కార్యదర్శి ఆచాల్, విఆర్ ఆరుణలను ప్రశ్నించారు. ఎన్నికలు సమీపిస్తూన్న సమయంలో ఈ పక్రియ ముందుకు సాగదని తమ ఇళ్ళ తొలగిస్తే తామకు ఇళ్ళులేక గాలిలో ఉండిపోవల్సి వస్తుందని గ్రామస్తులు పేర్కొన్నారు. అధికారులు తమకు ఇచ్చి హామీ ఇంతవరకు ఒకటి నేరవేరలేదని ఈ సమయంలో తాము ఈ పక్రియను ఏవిధంగా విశ్వసించదలమన్నారు. ఈ ప్రశ్నలకు అధికారుల నుండి "స్పష్టమైన హామీ రాకపోవడంతో తాము ఇళ్లు తొలగింపు చర్యలకు ఒప్పుకోనేది లేదని పేర్కొన్నారు. నిర్వాసితులతో కనీసం సమావేశం ఏర్పాటు చేయకుండా కొంతమంది నుండి మాత్రమే రహస్యంగా కొత్త పత్రాలు వసూలు చేయడం తమకు అనేక అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. ముందుగా అధికారులు వసూలు చేసిన పత్రాలు లబ్దిదారులకు తిరిగి అందించాలని డిమాండ్ చేసారు. లేకుం టే ధర్నా చేస్తామని పేర్కొన్నారు. దీంతో సచివాలయ అధికారులు నిర్వాసితులుకు వాలంటీర్ల నుండి వసూలు చేసిని వివిధ పత్రాల జిరాక్సును తిరిగి అందిచారు. ఈ సందర్భంగా ఎంపిటిసి ముకుం ద కంసు వెంకటరమణ, దశరథ, భీమారావులు విలేచకులతో మాట్లాడుతూ నిర్వాసితులకు ప్రజల సమక్షంలో న్యాయం చేసిన తరువాతనే రోడ్డు పనులు ప్రారంభించాలని పేర్కొన్నారు. తాము గతంలో చెప్పినట్లు ఇళ్ళ స్థలంతో పాటు పరిహారం నిర్వాసితులు ఖాతాలలో జమచేయాలని, లేకుంటే రోడ్డు పనులను అడ్డుకుంటా మని స్పష్టం చేసారు. అనంతరం సచివాలం వద్దకు చేరుకున్న మండపరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు ఉదయకుమార్ వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పాలిన శ్రీనివాస్ నిర్వాసితులతో మంతనాలు జరిపి ఒళ్ళు స్థలాలు మంజూరు చేసిన తరువాతనే రోడ్డు పనుల పక్రియ ప్రారంబిసామని హామీ ఇవ్వడంతో బాధితులు శాంతించారు.

లక్ష్యసాధనలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు

- వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి
- వైదాధికారుల సమీక్షా సమావేశంలో కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : లక్ష్యసాధనలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు, గ్రామ స్థాయిలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేస్తూ ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. శనివారం కలెక్టరెట్ సమావేశమందిరంలో పనుల్లో పురోగతి లేని 27 పి.హెచ్.సి డాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ 27 పి.హెచ్.సిల పనుల నిర్వహణపై ఆరా తీశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కోర్లాం, సారవకోట, తాడివలస, బెలగాం, కొలిగాం, సింగుపురం, మాణిక్యపురం, బైదిలాపురం, మెట్టక్క వలస, చొర్లంగి, పి.హెచ్.సిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లను ప్రోత్సహించడం, సుఖ ప్రసవాలు చేయడం, ప్రణాళికా ప్రకారం ఇమ్యునైజేషన్ వ్యాక్సినేషన్ ప్రక్రియ చేపట్టడం, మాతృ, శిశు మరణాల తదితర పనులు పురోగతి లేక పోవడం పై ఆరా తీశారు. విధుల నిర్వహణలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని, క్రమశిక్షణ చర్యలుంటాయాని హెచ్చరించారు. సారవకోట, తాడివలస పి.హెచ్.సి డాక్టర్లకు, ఎన్. సి.డి ప్రోగ్రాం ఆఫీసర్ కు షోకాజ్ నోటీస్ ఇవ్వవలసినదిగా డిఎంఅండ్ హెచ్ఓ కి జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా.బి. మీనాక్షి, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా అనురాధ, డి.సి.హెచ్.ఎస్ జె. భాస్కర రావు, మాస్ మీడియా అధికారి పైడి వెంకటరమణ, హర్బన్ మెడికల్ ఆఫీసర్ డా.జంపు కృషమోహన్, ఆరోగ్య శ్రీ కోర్డినేటర్ డా.పి.ప్రకాష్ రావు, ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇస్తున్న స్థలాలను చూసి ఓర్వలేని చంద్రబాబు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పాతపట్నం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్ళు లేనటువంటి పేదింటి అక్క చెల్లెమ్మలకు, దేశంలో ఎక్కడా లేని విధంగా పెద్ద ఎత్తున (30.75 లక్షల మందికి) ఇళ్ల పట్టాలు ఇవ్వడంతో పాటు, ఇళ్ళు నిర్మించే కార్యక్రమంలో భాగంగా అమరావతిలో 50వేల మందికి ఇళ్ళ పట్టాలు ఇవ్వడానికి నిర్ణయించడంపై, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు గౌరవంగా తలెత్తుకు బ్రతకడం చూసి ఓర్వలేక పేదాలను కించపరిచేలా... "మీకు ఇచ్చే సెంటు భూమి శవం పూడ్చడానికి సరిపోతుందంటూ" టీడీపీ నేత చంద్రబాబునాయుడు అహంకారపూరిత వ్యాఖ్యలు చేసినందున చంద్రబాబునాయుడి అప్రజాస్వామిక, అహంకారపూరిత వ్యాఖ్యలను నిరసిస్తూ పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం ప్రాంగణం నందు, స్థానిక శాసన సభ్యురాలు రెడ్డి శాంతి బడుగు, బలహీన, దళిత, గిరిజన, మైనార్టీ వర్గాలను కలుపుకొని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి చంద్రబాబును ప్రశ్నిస్తూ మీ పాలనలో టిడ్కో గృహాల మంజూరులో లబ్ధి దారులకు మీరు ఇచ్చిన బెడ్ రూములు ఎన్ని సెంట్లతో నిర్మించారు మీ 14ఏళ్ల పాలనాలో పేదవారికి ఒక్క టన్నే ఒక్క ఇళ్ళ స్థలం ఇచ్చారా, అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బడుగు, బలహీన, దళిత, గిరిజన, మైనార్టీ వర్గాల మహిళలు మరియు వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టి.బి. వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

- వ్యాధి లక్షణాలను గుర్తించి, మెరుగైన వైద్యం అందించాలి
- కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: క్షయ వ్యాధి నిర్మూలన అందరి భాధ్యత అని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ప్రధాన మంత్రి టి.బి ముక్త్ పంచాయత్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ టి.బి. నిర్మూలనకు పంచాయతీ స్థాయిలో చేపడుతున్న వివరాలపై ఆరా తీశారు. లక్ష్యులు ఆదిగమించడానికి కారణాలపై ఆరా తీశారు. అమలుకు మీకు కావలసిన ఆర్ధిక, సిబ్బంది వివరాలు నివేదికలు తయారు చేయాలని డిప్యూటీ డి.ఎం.అండ్హెచ్ఓకి ఆదేశించారు. అలాగే టి.బి వ్యాధి లక్షణాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. టి.బి వ్యాధి నిర్ధారణా పరీక్షలు మరింత పెంచేలా చర్యలు చేపట్టాలన్నారు. వ్యాధి లక్షణాలను గుర్తించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని, అలాగే కావలసిన మందులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో తోలుత క్షయ నిర్ములన అధికారి మాట్లాడుతూ 2015 సంవత్సరం నుండి టి.బి కేసులు తగ్గాయి, కావలసిన మందులు అందుబాటు లో ఉన్నాయి. టి.బి వ్యాప్తిని అరికట్టెందుకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని వివరించారు. క్షయ నిర్ములనకు పంచాయతీ స్థాయిలో చేపట్టే పనులకుగాను పంచాయతీ శాఖ సహాయ సహకారాలు అందజేయాలని కలెక్టర్ డిప్యూటీ డిఎంఅండ్హెచ్ఓ అనురాధ కోరారు.

క్షయ నివారణ అధికారి అనురాధ మాట్లాడుతూ టి.బి. ముక్త పంచాయితీ సర్టిఫికెట్ కోసం గ్రామపంచాయతీ స్థాయిలో మండల అభివృద్ధి అధికారి, గ్రామ స్థాయిలో గ్రామ కార్యదర్శి, టిబి సూపర్వైజర్, పి.హెచ్.సి మెడికల్ అధికారి, ఆశ వర్కర్, ఏఎన్ఎం, ఎంఎల్హెచ్పీల సహాయంతో టి బి పరీక్షలు నిర్వహించి అక్కడ టిబి కేసులు నివేదికలు జిల్లా స్థాయి అధికారి పరిశీలించి రాష్ట్ర స్థాయి అధికారులకు అందజేయడం జరుగుతుంద న్నారు. అక్కడినుంచి సెంట్రల్ టిబి డివిజన్ కు సంబంధించిన వారు ఆ నివేదిక పరిశీలించాక గాంధీ బొమ్మలను టీబీ కేసులు లేని పంచాయతీ లకు అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి బి.మీనాక్షి, జిల్లా డిసిహెచ్ఎస్ జల్లు భాస్కర రావు, పరిషత్ సి.ఈ.ఓ వెంకట్ రామన్, జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్, అర్బన్ హెల్త్ సెంటర్ డా. కృష్ణ మోహన్, జిల్లా మాస్ మీడియా అధికారి పైడి వెంకటరమణ, రెడ్ క్రాస్ చైర్మన్ పి. జగన్మోహన్ రావు, బెజ్జిపురం యూత్ క్లబ్ బి. ప్రసాద రావు. స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకుల మంత్రి వెంకటస్వామి, రిమ్స్ జెమ్స్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్ల సేవలు వెలకట్టలేనివి

విశాలాంధ్ర-కాశీబుగ్గ : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి ప్రవేశ పెట్టిన వాలంటీర్ల వ్యవస్థలో వాలంటీర్లు చేస్తున్న సేవలు వెల కట్టలేనివని పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. శనివారం మొగిలిపాడు సచివాలయంలో వాలంటీర్లకు శాలువ కప్పి చైర్మన్ గిరిబాబు సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ గిరిబాబు మాట్లాడుతూ ప్రతి 50 ఇళ్లకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాలంటీర్లు ప్రజలకు అనేక రకాలు సేవలు అందిస్తున్నారని, వీరి సేవలు వెల కట్టలేమని అన్నారు. కార్యక్రమంలో వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

వాలంటీర్లు వ్యవస్థ దేశానికి ఆదర్శం

ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్

విశాలాంధ్ర-రణస్థలం : ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో "వాలంటీర్లకు వందనం" గ్రామ వార్డు వాలంటీర్ల సేవలకు గాను ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం, లావేరు, ఎచ్చెర్ల, జి.సిగడాం మండలాలకు సేవామిత్రా-సేవారత్న-సేవా వజ్ర పురస్కారాల ప్రధానోత్సవం కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పాల్గొని గ్రామ వాలంటీర్లకు ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్.(సేవామిత్రా10వేలు,-సేవారత్న-20వేలు, సేవావజ్ర 30వేలు) పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, రణస్థలం మండలం ఎంపీపీ ప్రతినిధి పిన్నింటి సాయికుమార్, లావేరు, జే.సి.ఎస్ ఇన్చార్జ్ లు చిల్ల వెంకటరెడ్డి, మీసాల శ్రీనువాసరావు, వైస్ ఎంపీపీలు రాయపురెడ్డి బుజ్జి, తోలేటి వెంకటరావు, వైస్ ఎంపీపీ ప్రతినిధి మైలపల్లి కామరాజు సర్పంచ్ బవిరి రమణ, ఎంపీటీసీ ప్రతినిధి పచ్చిగుళ్ల సాయిరాం, ఎంపీడీఓలు ధనుంజయరావు, సురేష్, కుమార్ పట్నాయక్, శ్రీనువాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 24 నుండి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

- హాజరుకానున్న 25,714 మంది విద్యార్థులు
- జిల్లా రెవిన్యూ అధికారి ఎం.రాజేశ్వరి

విశాలాంధ్ర-శ్రీకాకుళం: జిల్లావ్యాప్తంగా ఈ నెల 24 నుండి జూన్ 1వ తేదీ వరకు ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నట్లు జిల్లా రెవిన్యూ అధికారి ఎం.రాజేశ్వరి పేర్కొన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో మే 24 నుండి జూన్ 1వ తేదీ వరకు జరగనున్న ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు సజావుగా జరిగేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గత మార్చి మాసంలో జరిగిన ఇంటర్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరగడమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా మాస్ కాపీయింగ్ లేని జిల్లా కావడం ముదావహమని అన్నారు. ఇందుకు సహకరించిన అధికారులు, సిబ్బందిని ఆమె అభినందించారు. అదేస్ఫూర్తితో సప్లిమెంటరీ పరీక్షలు కూడా సజావుగా జరిగేలా సహకరించాలని అధికారులను కోరారు. మే 24 నుండి జూన్ 1వ తేదీ వరకు జరిగే ఈ పరీక్షల నిర్వహణ కోసం 71 కేంద్రాలను ఎంపికచేసినట్లు అధికారులు తెలిపారన్నారు. ఈ పరీక్షలకు జనరల్ మరియు ఒకేషనల్ కలిపి 25,714 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు ఆమె వివరించారు. ఉదయం 9.00గం.ల నుండి మధ్యాహ్నం 12.00గం.ల వరకు తిరిగి మధ్యాహ్నం 02.30గం.ల నుండి సాయంత్రం 05.30ల వరకు పరీక్షలు నిర్వహించబడతా యన్నారు. మార్చి మాసంలో జరిగిన ఇంటర్ పరీక్షలు ఉదయం వేళ మాత్రమే జరిగాయని, అయితే ఇపుడు రెండు షిఫ్టులలో పరీక్షలు జరుగుతున్నందున, వేసవి దృష్ట్యా విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్, ఇతర సదుపాయాలు ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో ప్రాంతీయ తనిఖీ అధికారి యస్.తవిటినాయుడు, జిల్లా ఒకేషనల్ విద్యాశాఖా ధికారి కె.ప్రకాశరావు, పోలీస్, ఏ.పి.ఇ.పి. డి.సి.ఎల్., ఆర్.టి.సి., వైద్య ఆరోగ్యం, తపాల శాఖలకు చెందిన అధికార ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణరావుకు రూ.30వేలు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-సోంపేట : మండలం మాకన్నపురం గ్రామంలో పొందూరు లక్ష్మణరావు అనే నిరుపేద కార్పెంటర్కు కిడ్నీపై కాన్సర్ కణితి ఏర్పడింది. దీంతో కిడ్నీ తొలగించారు. ఈ విషయం తెలుసుకుని మాకన్నపురం ఎంఎస్ఆర్ సేవా సంఘం రూ.30వేలు ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో మద్దిల నాగేశ్వరరావు, సర్పంచ్, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు ఉలాల హరికృష్ణ, మల్లా కోదండరావు, మద్దు శంకర్, కొక్కిరిగడ్డ తిరుపతి పాల్గొన్నారు.

లారీ ఢీకొని యువకుడు మృతి... ఇరువురికి గాయాలు

ఒకరి పరిస్థితి విషమం

విశాలాంధ్ర-ఆమదాలవలస: పురపాలక సంఘ పరిధిలో బొడ్డేపల్లి పేట జంక్షన్ వద్ద సీఎస్పీ రోడ్డు పై జరిగిన రోడ్డు ప్రమాదంలో చిలక పల్లి మణికంఠ(23) మృతి చెందారు. పూజారిపేట నుండి సిఎస్పి రోడ్డు ఎక్కే మలుపు వద్ద అటువైపుగా వస్తున్న లారీ శనివారం ఉదయం ఢీకొనడంతో ఒకరు మృతిచెందగా ఇరువురికి గాయాలయ్యాయి. అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. శనివారం ఉదయం 10 గంటల సమయంలో 18 వ వార్డు బొడ్డేపల్లి పేట గ్రామం సమీపంలో ద్విచక్ర వాహనదారులను లారీ ఢీకొన్న ఘటనలో ఒకరి మృతి చెందగా మరో ఇద్దరు గాయపడ్డారు. లారీ ద్విచక్ర వాహనం ఢీకొనే సమయంలో వేగాన్ని నిలువురించుకో లేక పోయారు. దీంతో మృతుడు మణికంఠ లారీ చక్రాల కిందనే నలిగిపోయాడు. పోలీసులు చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి. పశ్చిమ గోదావరి జిల్లా భీమడోలు కు చెందిన పిడిమి రాజులమ్మ తన తమ్ముడు వివాహం కోసం కన్నవారి గ్రామము కొర్లకోట కు ఇటీవల చేరుకు న్నారు. పెళ్లి సందడి లో భాగంగా సామాన్లు కొనుగోలు చేసే నిమిత్తం శనివారం ఉదయం రాజులమ్మ తోటి కోడలైన పిడిమి మీనా తో కలిసి తమ బంధువుల కుమా రుడు జలుమూరు మండలం బుడితి గ్రామానికి చెందిన చిలక పల్లి మణికంఠ (23) ద్విచక్ర వాహనంతో ఆముదాలవలస లో పెళ్ళి సారె సామాన్లు కొనుగోలు చేసేందుకు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో పూజారిపేట మీదుగా కొర్లకోట గ్రామం వెళ్లే క్రమంలో బొడ్డేపల్లి పేట జంక్షన్ వద్ద పాలకొండ వైపు వెళ్తున్న లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో మణికంఠ అక్కడికక్కడే మృతిచెందగా మీనా రాజులమ్మకు కూడా గాయాలు కావడంతో 108 సహాయంతో శ్రీకాకుళం సర్వజని ఆసుపత్రికి తరలించారు. బంధు వులకు సమాచారం అందించడంతో వారు ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు. క్షణ కాలంలో జరిగిన ఈ ప్రమాదంలో క్షతగాత్రులను ఆదుకోవడంలో స్థానికులు సహకరించారు. పిడిమి రాజులమ్మ ఫిర్యాదు మేరకు ఎస్సై వై. కృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గుండెపోటుతో టీచర్ మృతి

విశాలాంధ్ర-సోంపేట : మండలం కొర్లాం గ్రామానికి చెందిన రాంబుడ్డి గంగారావు (54) అనే ఉపాధ్యాయుడు శనివారం ఉదయం 8 గంటల ప్రాంతంలో గుండెపోటు రావడంతో ఒక్కసారిగా కుప్పకూలిపోయి మృతి చెందారు. ఆయన సోంపేట మండలం పొత్రఖండ ప్రభుత్వ హైస్కూల్లో హిందీ టీచర్గా విధులు నిర్వహిస్తున్నారు. టీచర్ మృతితో గ్రామంలో విషాదం నెలకొంది.

ప్రపంచస్థాయి ఉద్యోగాలందించటమే 'స్కిల్ హబ్' లక్ష్యం

విశాలాంధ్ర-నరసన్నపేట : డిగ్రీ చదువుతున్న విద్యార్థుల్లో వృత్తి, నైపుణ్యా లను మెరుగు పరిచి, ప్రపంచస్థాయి ఉపాధి, ఉద్యోగాలు అందించటంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఏర్పాటుచేసిన ప్రత్యేక స్కిల్ హబ్ లక్ష్యమని మాజీ డిప్యూటీ సిఎం, ధర్మాన కృష్ణదాస్ అన్నారు. శనివారం ఆయన స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్కిల్ హబ్ను ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి ప్రతినిధులు, కరిమి రాజేశ్వరరావు, ఆరంగి మురళీధర్, బురల్లి శంకరరావు, చింతు రామారావు, కెనిహచ్బి.గుప్తా, చీపురు కృష్ణమూర్తి, రాజాపు అప్పన్న, తంగుడు జోగారావు, పాగోటి రాజారావు, వైశ్యరాజు కేశవరాజు, కనపల శేఖర్రావు పాల్గొన్నారు.

బాలికపై ఆటోడ్రైవర్ అత్యాచారం

విశాలాంధ్ర-రణస్థలం : లావేరు మండలంలోని ఓ గ్రామంలో బాలికపై రణస్థలం మండలం వీఎన్.పురం గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ బస్వ హేమంత్ అనే యువకుడు అత్యాచారానికి పాల్ప డ్డాడు. బాధితురాలు, తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. సిఐ ఆదాం ఎస్.ఐ కోటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం. ఈనెల 10న ఆటోడ్రైవర్ బాలికకు మాయ మాటలు చెప్పి విశాఖపట్నం తీసుకువెళ్లి అత్యాచారం చేశాడని, అయితే ముద్దాయితోపాటు మరో ముగ్గురుని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు సీఐ ఆదాం మీడియాకు తెలిపారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : మంత్రి సీదిరి

విశాలాంధ్ర-పలాస: రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతులకు అనేక సంక్షేమ పథకాలు, పింఛన్లు అందజేస్తుందని, వీటిని విభిన్న ప్రతిభావంతులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. శనివారం పలాస ప్రగతిభవన్ ప్రాంగణంలో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు చేతుల మీదుగా విభిన్నప్రతిభావంతులకు రిట్రోఫిటెడ్ మూడు చక్రాల వాహనాలు, మోటరైజ్ వాహనాలు (స్కూటీలు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ 12 లక్షల రూపాయల విలువైన 10 మూడు చక్రాల వాహనాలు 10 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ వాహనాలు తీసుకున్న లబ్ధిదారులు చాలా ఆనందంగా వ్యక్తం చేశారన్నారు. గతంలో ఎప్పుడు లేని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి విభిన్న ప్రతిభావంతులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని, ప్రతి నెల 3వేల రూపాయలు పింఛను ఇంటి వద్దే అందజేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో సహాయ సంచాలకులు కె.కవిత, లబ్ధిదారులు పాల్గొన్నారు.

83 మందికి 'శంకర్ ఫౌండేషన్' కంటి తనిఖీలు

విశాలాంధ్ర-నరసన్నపేట : మండలంలో మడపాం గ్రామంలో శనివారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ, శ్రీకాకుళం వారి సౌజన్యంతో పాండురంగ వెల్ఫేర్ సొసైటీ, మడపాం



(కొత్తపేట) వారి ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఫౌండేషన్ అప్తాలమిక్ ఆఫీసర్, డా.భారతి సుమారు 83మందికి కంటి తనిఖీలు చేశారు. వీరిలో 28మందికి కంటి ఆపరేషన్ కొరకు విశాఖపట్నంలోని శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రికి తరలించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాండురంగ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు, కె.రాజేష్, జాయంట్ సెక్రటరీ, టి.ఎర్రంనాయుడు, కోశాధికారి, పి.సంతోష్, క్యాంప్ కోఆర్డినేటర్స్, టి.రామారావు, సోమేష్కుమార్, కిర్రాక్ యూత్ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు



విశాలాంధ్ర-కవిటి: లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం అని బెలగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు పి రాకేష్, డి కవిత అన్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని బెలగాం గ్రామం పీహెచ్ పరిధిలోని గ్రామాలైన కొత్త కొజ్జిరియ, అగ్రహారం లింగ నిర్ధారణ పరీక్షల చట్టం పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యులు రాకేష్, కవిత మాట్లాడుతూ గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షల చట్టం ప్రకారం ప్రభుత్వ, ప్రయివేటు స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పిసిపిఎన్డిటి చట్టం 1994 ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లు రుజువైతే రెండు నుంచి ఐదేళ్ల వరకు జైలు శిక్ష, రూ.50వేలు జరిమానా విధించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ ఎం కృష్ణారావు, హెల్త్ ఎడ్యుకేటర్ మంగమ్మ, ఎం ఎల్ హెచ్ పి ఏస్ లు,ఏ డబ్ల్యూ డబ్ల్యూ, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

వలంటీర్లకు అవార్డులు

విశాలాంధ్ర-జలుమూరు: మండలంలోని 24 గ్రామ సచివాలయాల్లోనూ ప్రభుత్వం ఎంపిక చేసిన వజ్రవలంటీర్లు సేవా మిత్ర, సేవా రత్న, సేవా అవార్డులను ప్రదానం చేశారు. ఎంపీ డీవో జీవీ రవికుమార్ తెలిపారు. శనివారం నుంచి వారం రోజుల పాటు వలంటీర్లకు అవార్డులు ప్రదానం చేశారు. తొలిరోజు పెద్దదూగం, రాణ రావిపాడు సచివాలయాల్లో కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. 22న సోమవారం లింగాలవలస, చల్లవానిపేట, తలితిరియా సచివాలయాల్లో.. 23న మంగళవారం జోనంకినకి, శ్రీముఖలింగం, మరివలస, నగరికటకం సచివాలయాల్లో నిర్వహిస్తామన్నారు. అలాగే.. 24వ బుధవారం పర్లాం. అందవరం, అల్లాడ, సవిరిగాం. సచివాలయాల్లో 25న గురువారం తిమ్మడం, కొమనాపల్లి, గుడివాడ, అక్కురోణాల్లో 26న శుక్రవారం ఎలమంచిలి, పాగోడు, వెంకటాపురం సచివాలయాల్లో 27న శనివారం టెక్కలిపాడు. కరవంజ, జలుమూరు సచివాలయాల్లో అవార్డు ప్రధాన కార్యక్రమం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని రవికుమార్ తెలిపారు.

గోదాలంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం బోరుభద్ర పంచాయతీ గోదలాం గ్రామంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఆలయ కమిటీ ప్రతినిధులు పాలిన వసంతరావు తెలిపారు. ఈనెల 22 నుంచి శివాలయం పునః ప్రతిష్టాపన కార్యక్రమం సందర్భంగా కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 22 నుంచి 24 వరకు పోటీలు నిర్వహించడం జరుగుతుందని , ఈ సందర్భంగా గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి 20 వేల రూపాయలు, ద్వితీయ బహుమతి 15 వేల రూపాయలు, తృతీయ బహుమతి పదివేల రూపాయలు బహుకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా స్వామి స్థితప్రజ్ఞానంద స్వామి వారిచే ప్రవచనాలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

శ్రీకాకుళం పార్లమెంటు వైసీపీ అభ్యర్థి ఎవరు?

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: 175కి 175 అసెంబ్లీ స్థానాలు విజయం సాధించగలం అని ధీమా వ్యక్తం చేస్తున్న జగన్మోహన్ రెడ్డికి, శ్రీకాకుళం పార్లమెంటు స్థానంలో పోటీ చేసే అభ్యర్థి ఎవరు కనపడక పోవడం కార్యకర్తలకు ఆందోళన కలిగిస్తుంది. ఇప్పటికే చాలా వరకు అసెంబ్లీ మరియు పార్లమెంట్ స్థానాల అభ్యర్థులను ప్రకటించినా...! శ్రీకాకుళం పార్లమెంటు విషయం మాత్రం చర్చికి రాకపోవడానికి గల కారణం ఏంటి...? వాస్తవానికి మూలపేట పోర్ట్ శంకుస్థాపన వరకు దువ్వాడ శ్రీనివాస్ ఎంపీగా పోటీ చేస్తారని అందరూ భావించారు. నిజానికి 2019 ఎలక్షన్లో గట్టి పోటీని ఇచ్చిన వ్యక్తి దువ్వాడ శ్రీను. అయితే దువ్వాడను టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడంతో ఎంపీగా ఎవరు పోటీ చేస్తారనే విషయం కార్యకర్తల ఆందోళనకు కారణమవు తుంది. జిల్లాలో మూడు ప్రధాన కులాల మధ్య గట్టి పోటీ ఏర్పడినప్పటికీ పార్లమెంటు స్థానంలో మాత్రం కళింగ, వెలమ కులాలు ఇప్పటివరకు ఆధిపత్యం చెలయించ గలిగేవి. కళింగ కులానికి చెందిన బలమైన అభ్యర్థి దువ్వాడను అసెంబ్లీ అభ్యర్థిగా ప్రకటించడం వలన కింజరాపు రామ్మోహన్ నాయుడు విజయం సునాయసంగా మారనుందని రాజకీయ మేధా వులు ఆలోచన. అయితే మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి పార్టీలో అందుబాటులో ఉన్నప్పటికీ, ఆమెను సీనియర్ నేతలు వ్యతిరేకిస్తున్నారని సమాచారం. టిడిపిలో బలమైన అభ్యర్థి అయిన కింజరాపు ఎర్రన్నాయుడు పై భారీ మెజారిటీతో గెలిచిన కృపారాణికి మరో అవకాశం ఇస్తే గెలిచే అవకాశం లేకపోలేదు. ఆమె మహిళా అభ్యర్థి, జిల్లాలో మహిళా ఓటింగ్ ఎక్కువ శాతం ఉండడం వల్ల మరియు ఆమె వృత్తిరీత్యా డాక్టర్ అవడం వల్ల ప్రజల్లో కొంత ఆదరణ అనేది ఉంది, పైగా కేంద్ర మంత్రిగా పని చేసిన అనుభవం పార్టీకి కలిసి వచ్చే అంశం. కృపారాణి అభ్యర్థిగా ఉంటే కుల రహిత రాజకీయం అనేది కనపడే అవకాశం లేకపోలేదు. అయితే పథకం ప్రకారం ప్రణాళికలు రచించే నాయకుడిగా గుర్తింపు ఉన్న జగన్మోహన్ రెడ్డి ఇప్పటికే ఏదో ఆలోచన చేసి ఉంటారని కార్యకర్తల మనసుల్లో ఉన్నప్పటికీ, అభ్యర్థిని ప్రకటించక పోవడం అనేది కార్యకర్తలని కొంత ఆందోళనకు గురిచేస్తుంది. ఈ విషయం పైన జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకులు ఆలోచన చేయవలసి ఉంది.

వాలంటీర్లే రాష్ట్రానికి నిజమైన సంక్షేమ సారధులు

ఎంపీపీ ఉమామల్లేశ్వరరావు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : ఒకటో తేదీన తెల్లవారు జామున వృద్ధుల గడపకువెళ్ళి పెన్షన్ కానుక ఇవడంతో పాటు ప్రతి ప్రభుత్వ పథకాల్ని లబ్ధిదారులకు చేరుస్తున్న వాలంటీర్లే రాష్ట్రానికి నిజమైన సంక్షేమ సారధులని మండలపరిషత్ అధ్యక్షుడు రోణింకి ఉమామల్లేశ్వరరావు అన్నారు. వాలంటీర్లుకు వందనం కార్యాక్రమంలో భాగంగా శనివారం గంగరాం, యలమంచిలి, లఖందిడ్డి గ్రామ సచివాలయాల వాలంటీర్లుకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె. నిశ్చల ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాన్ని ప్రజల గడప వద్దకు చేర్చి నిజమైన ప్రజాసేవ చేస్తున్న వాలంటీర్లు కేవలం సేవకులు కాదని, స్వచ్ఛంద సైనికులని పేర్కొన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా ఉన్న ఈ వాలంటీర్ సైన్యం ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న మంచిని చెప్పాలని కోరారు. మన ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్‌రెడ్డి పెట్టుకున్న నమ్మకమే వాలంటీర్లు అంటూ పేర్కొన్నారు. ప్రజలకు మంచి చేస్తున్న ప్రభుత్వానికి ప్రతి ఒక్క విషయంలోనూ తోడుగా నిలుస్తున్న వాలంటీర్ వ్యవస్థే మహా సైన్యమని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యాక్రమంలో సర్పంచ్‌లు పేడాడ జోత్న వెంకటరావు, బమ్మిడి పద్మగణపతిరావు, కవిటి అమ్ములమ్మ రామరాజు, ఎంపీటీసీ హనుమంతు గోవిందరావు, సింగుపురం వినోద్, స్థానిక పెద్దలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జీడి వ్యాపారులకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర-పలాస : కాశీబుగ్గ ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న జీడి వ్యాపారులకు కాలుష్య నియంత్రణ శాఖ అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని, జీడి వ్యాపారులకు న్యాయం చేయాలని కాశీబుగ్గ ఇండస్ట్రియల్ ఏరియా జీడి పరిశ్రమ సంఘం అధ్యక్షులు మల్లా రామేశ్వరరావు రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజును కోరారు. పలాస ప్రగతి భవనంలో శనివారం ఇండస్ట్రియల్ ఏరియా జీడి పరిశ్రమ వ్యాపారులు తమ సమస్యయలను విన్నవించారు. ఈ సందర్భంగా రామేశ్వర రావు మాట్లాడుతూ 2006 నుంచి ఇండస్ట్రియల్ ఏరియాలో జీడి పరిశ్రమలు పెట్టుకొని జీవనం సాగిస్తున్నామని, ప్రస్తుతం కాలుష్య నియంత్రణ శాఖ అధికారులు వ్యాపారులకు ఇబ్బందులు పెడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో రోస్టింగ్ విధానం ఉండదని, వాటిని పక్కనపెట్టి బాయిలింగ్ విధానంలో జీడి పిక్కలను కాల్చడం జరుగుతుందని చెప్పారు. ఇప్పుడు కూడా జీడిపెక్కల నుంచి ఒక ఎక్కువగా వస్తుందని కాల్స్ నియంత్రణ అధికారులు వ్యాపారులకు నోటీసులు ఇస్తున్నారని ఇలా అయితే తాము వ్యాపారాలు చేయడం కష్టమని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమలు కూడా పట్టణానికి దూరంగా ఉన్నాయని ఈ విషయం అధికారులకు తెలిసినప్పటికీ ఇబ్బందులు గురి చేయడం ఎంతవరకు సమంజసమని వాపోయారు. దీనిపై మంత్రి స్పందిస్తూ కాలుష్య నియంత్రణ అధికారులతో మాట్లాడి అటు వ్యాపారస్తులకు ఇటు అధికారులకు ఇబ్బందులు తరతకుండా జీడి పరిశ్రమలో నిబంధనలు పాటించి బాయిలింగ్ చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఇరు వర్గాలకు సముదాయించారు. మంత్రి కలిసిన వారిలో జీడి వ్యాపారులు శాసనపురి శ్రీను టంకాల నాగభూషణ్ పెంట శ్రీధర్ అచ్యుతరావు రాజు తదితరులు పాల్గొన్నారు.

జీవన విధానాన్ని మార్చుకోవాలి

కాలుష్య నియంత్రణ శాఖ ఎఈ కరుణ శ్రీ

విశాలాంధ్ర-పలాస : ప్రతి ఒక్కరూ తన జీవన విధానాన్ని మార్చుకోవాలని, పర్యావరణాన్ని రక్షించాలని శ్రీకాకుళం కాలుష్య నియంత్రణ శాఖ ఏఈ కరుణ శ్రీ అన్నారు. పలాస కాశీబుగ్గ జంట పట్టణాలలో శనివారం కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు శ్రీకాకుళం కాలుష్య నియంత్రణ శాఖ ఈఈ శంకర్ నాయక్ ఆదేశాల మేరకు పర్యావరణం పరిరక్షణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం పలాస ఇందిరా గాంధీ చౌక్ వద్ద రోడ్డుపై పడి ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలన్నారు. ఎక్కువ శాతం ప్లాస్టిక్ వాడటం వల్లే పర్యావరణంలో మార్పులు చెందుతున్నాయని, వాటి ప్రభావం మానవాళిపై పడుతుందని చెప్పారు. విద్యుత్ వాడకాన్ని తగ్గించాలన్నారు. ఆహార పదార్థాలను వృధా చేయొద్దని సూచించారు. కార్యక్రమంలో పలాస పిసిఎంఎ అధ్యక్షులు మల్లా సురేష్ కుమార్, కార్యదర్శి కె వి శివకృష్ణ, కోశాధికారి పి రవికాంత్, వైశ్య సంఘం మాజీ అధ్యక్షులు మల్లా భాస్కరరావు, బెల్లాల నారాయణరావు, పెంట శ్రీను, టి వెంకటరమణ, పెంట కిరణ్, కొంచాడ సతీష్, డోకి నాగేష్, వద్ది నాగేష్, తాళాసు శ్రీను, పెంట మన్మథ తదితరులు పాల్గొన్నారు.

వేళాపాళా లేని విద్యుత్ కోతలు

- అల్లాడుతున్నప్రజలు, ముందస్తు సమాచారం ఇవ్వండి సారూ...

విశాలాంధ్ర -కోటబొమ్మాళి: అనదికార విద్యుత్ కోతలతో కోటబొమ్మాళి మండల కేంద్రంలో పాటు గ్రామీణ ప్రాంతప్రజలు అల్లాడుతున్నారు. గత కొద్ది రోజులుగా రాత్రి, పగలు అని చూడకుండా గంటల సమయం విద్యుత్ అంతరాయం కలగడంతో ఎండవేడికి, ఉక్కబోతకు నానా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళ్ళల్లో విద్యుత్ తీయటం వల్ల ప్రజలు ఇళ్ల నుండిబయటకు వచ్చి రోడ్లపైనే పడిగాపులు కాస్తున్నారు. అనధికారంగా ముందస్తు సమాచారం లేకుండా విద్యుత్ నిలిచి పోవడంతో వృద్ధులు, చిన్న పిల్లలు, మహిళలు అనేక ఇబ్బందులను ఎదుర్కొవాల్సి వస్తుందని, బయటకూడా గాలి లేకపోవడంతో దోమల బెడద అధికంగా ఉండటం ఉక్కపోత అధికంగా ఉండటం వలన చిన్న పిల్లలు మహిళలు నానా ఇబ్బందులు ఎదుర్కొవలసిన పరిస్థితి వస్తుందని గ్రామస్థులు వాపోతున్నారు. విద్యుత్ సమస్యలు వచ్చినప్పుడు ప్రజలకు ముందస్తుగా సమాచారం ఇచ్చినట్టయితే తగు జాగ్రత్తలు తీసుకుంటామని ఇంతగా ఇబ్బంది పడే పరిస్థితులు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకొనేవాళ్ళమని ప్రజలు అంటున్నారు. అనుకోకుండా హఠాత్తుగా విద్యుత్ నిలిపి వేయడం వలన ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొవలసిన పరిస్థితి నెలకొంటుందని పలువురు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన విద్యుత్ అధికారులు ముందస్తు జాగ్రత్తలుగా విద్యుత్ అంతరాయం ఉన్నట్లయితే ముందస్తుగా సమాచారం ప్రజలకు తెలియజేయవల్సినదిగా పలువురు కోరుతున్నారు.

హైకోర్టు సీజేగా శేషసాయి

- నియామకంపై జిల్లా బార్ అసోసియేషన్ హర్షం



విశాలాంధ్ర -శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక న్యాయమూర్తిగా సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకట శేష సాయి నియామకంపై శ్రీకాకుళం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ఎన్ని సూర్యారావు, పొన్నాడ రాములు హర్ష వ్యక్తం చేశారు. ఈ మేరకు జిల్లా కోర్ట్ ఆవరణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా నియామకం కావడం పట్ల కూడా వర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబంలో జన్మించారని తెలిపారు. 1987 జూలైలో న్యాయవాదిగా ఎన్రోల్ అయ్యారని చెప్పారు. రెవెన్యూ కేసుల్లో దిట్ట అయిన పి. రాజగోపాల్ రావు వద్ద జూనియర్ గా వృత్తి జీవితాన్ని ఆరంభించారని వివరించారు. సివిల్, క్రిమినల్, సర్వీసు, రాజ్యాంగ కేసులతో సహా అన్ని రకాల చట్టాలకు సంబంధించిన కేసుల్లో నైపుణ్యం సంపాదించారని స్పష్టం చేశారు. అతి తక్కువ కాలంలో సొంతంగా ప్రాక్టీస్ మొదలుపెట్టారని, విద్య, సంస్కృతి, సంగీతం, తత్వం అంటే ఆసక్తి ఉందని వివరించారు. హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్ గా, ఏపీ బార్ కౌన్సిల్ ప్యానల్ అడ్వొకే ట్ , పోలవరం ప్రాజెక్టుపై ఒడిశా ప్రభుత్వం దాఖలు చేసిన సూట్ లో రాష్ట్ర ప్రభుత్వం తరఫున జూనియర్ న్యాయవాదిగా వ్యవహరించారని తెలిపారు. 2013 ఏప్రిల్ 12న అవిభాజ్య ఆంధ్రప్రదేశ్ హైకో ర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారని వివరించారు. రాష్ట్ర విభజన తరువాత 2019లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా ప్రమాణం చేశారని, ఇప్పటివరకు నంబర్ 2 స్థానంలో కొనసాగారని అన్నారు. ఈ సమావేశంలో శ్రీకాకుళం బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గొంటి చంద్ర మోహన్, ట్రెజరర్ ఎల్ నారాయణ, కార్యదర్శి లైబ్రరీ ఎం భవానీ ప్రసాద్, స్పోర్ట్స్, కల్చరల్ కార్యదర్శి భాస్కర రావు పాల్గొన్నారు.

కొత్తపేటలో ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడకలు

విశాలాంధ్ర -కోటబొమ్మాళి : జూనియర్ నందమూరి రామారావు జన్మదినం సందర్భంగా నందమూరి అభిమానులు శనివారం స్థానిక కొత్తపేట గ్రామంలో గల శ్రీ కొత్తమ్మతల్లి ఆలయంలో ఎన్టీఆర్ పేరున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు కేక్‌కు కట్ చేసి చిన్నారులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు కంబాల రాజు (ఇరానీ రాజు), జీరు రామకృష్ణ, రెడ్డి సిమ్మన్న, కవిటి అప్పలస్వామి, పరపటి రాము, యాళ్ళ లక్ష్మణరావు, దాట్ల ఈశ్వర్‌రెడ్డి, యంగ్‌స్టార్‌యూత్ కొత్తపేట సభ్యులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ని సత్కరించిన జిల్ ఫౌండేషన్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: జిల్లా రెడ్ క్రాస్ సంస్థ ద్వారా అందించిన విశిష్ట సేవలకు సంబంధించి రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీరు చేతుల మీదుగా బంగారు పతాకాన్ని అందుకున్న శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ కు అబినందల వెల్లువ కొనసాగుతునే ఉంది. కోవిడ్ కష్ట కాలంలో నిధుల సమీకరణ, కోవిడ్ బారిన పడిన బాధితులకు వైద్య సేవలు అందించటం, రక్త నిల్వల సేకరణ, తలసేమియా, కుష్టు, క్షయ, రోగులకు అందిస్తున్న సేవలు, ప్రతి రోజు సుమారు 350 మంది నిస్సహాయులకు నిత్య అన్నపూర్ణ పథకాన్ని నిర్విరామంగా అమలు చేస్తూ విశిష్ట సేవలు అందించి జిల్లాను అభివృద్ధిలో నడిపించినందుకు ఈ రోజు జిల్ ఫౌండేషన్ ఘనంగా సత్కరించి జిల్లాకు రెడ్ క్రాస్ సేవలతో పాటు, మీ సేవలు కూడా అమోహమని తెలిపారు. అనంతరం జిల్ ఫౌండేషన్ సేవలు ఇలాగే కొనసాగాలని కలెక్టర్ ఆకాంశించారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ డాక్టర్. ప్రియాంక, జిల్ ఫౌండేషన్ అధ్యక్ష్యులు సత్య సాయి, ఉపాధ్యక్ష్యులు జాడ సాయి, సెక్రటరీ కే. శివ, సమాజ సేవకులు నంది. ఉమా శంకర్, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

పలాస మున్సిపల్ చైర్మన్ గిరిబాబు

విశాలాంధ్ర -పలాస: మన పరిసర ప్రాంతాల్లో పర్యవరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యతన మనందరిపై ఉందని పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. త్వరలో రానున్న పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆర్ఆర్ఆర్ కార్యక్రమానికి చైర్మన్ గిరిబాబు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపయోగకరమైన వస్తువులను పారా వేసి పర్యావరణంను పాడు చేయకుండా వాటిని మళ్లీ ఉపయోగించే విధంగా చర్యలు తీసుకోవాలని, దీని వలన పరిసర ప్రాంతాలు పర్యావరణంను

శ్రీ నీలమణి గ్రామ దేవత ఉత్సవాలకు ఎమ్మెల్యే విరాళం

విశాలాంధ్ర -పాతపట్నం: నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి గ్రామదేవత శ్రీ నీలమణి దుర్గ అమ్మవారి ఉత్సవాల సందర్భంగా ప్రధాన ఉత్సవ కమిటీ సభ్యులకు తన క్యాంపు కార్యాలయంలో 5,00,116 రూపాయలను అందచేశారు. అమ్మవారి దీవెనలు అందరకి ఉండాలని అకాంక్షించారు.

24 నుండి ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు

విశాలాంధ్ర -జలుమూరు: సప్లమెంటరీ ఇంటర్ పరీక్షలను ప్రారంభించనున్నారు. దీనికోసం జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేపట్టారు. 86 పరీక్ష కేంద్రాలను కేటాయించి 86 మంది చీఫ్ సూపరిండెంట్ లు, సిబ్బందిని, స్క్వాడ్లను నియమించారు. జిల్లా నుంచి పరీక్షలకు 31 572 మంది విద్యార్థులు అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు రాయనున్నారు. ఇందులో సంవత్సరం 20 333 మంది, ద్వితీయ సంవత్సరం 11239 పరీక్ష రాయనున్నారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా త్రాగునీరు వైద్య సేవలు అందించే విధంగా ఏర్పాటు చేశారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.

ఎండలను సైతం లెక్కచేయకుండా..!

విశాలాంధ్ర-మందస : వేసవి దృష్ట్యా భయంకరమైన ఎండలు.. మధ్యాహ్నం ఉక్కపోత తో కూడిన వేడి సాయంత్రం ఉరుములు మెరుపులతో కుండ పోత వర్షం.. ఉదయమంతా ఎండకు చెమటతో తడిచి ముద్దయి.. సాయంత్రం వర్షానికి సైతం తడిచి ముద్దయిన కూడా ఎక్కడా విరామం లేకుండా అడుగడుగునా జన నీరాజనంతో స్వాగత సత్కారాలతో గతంలో ఏ ప్రజాప్రతినిధి వెళ్లని మారుమూల గిరిజన గ్రామాలను సైతం సందర్శించి గిరిజనుల కష్టాలను తెలుసుకుంటున్న రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు రాకతో ఆ ఆదివాసి పల్లెలన్ని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి మండలం హంసరాలి పంచాయతీ పరిధిలో గల పెట్టువా, చీకిడిగాం, కొయిటాసాయి, చిన్నవీధి, చిన్నటొబ్బూరు, టొబ్బూరు, బురుసాయి, మందవూరు గిరిజన గ్రామాల్లో పర్యటించి గిరిజనులకు స్వాంతన కలిగించారు. గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి గిరిజన అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టారని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేందుకు కృషి చేస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేసి జగన్మోహనరెడ్డిని ముఖ్యమంత్రి చేసేందుకు గిరిజనులు సహకరించాలని కోరారు. హంసరాలి సర్పంచ్ బి.జగదీష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిపి డొక్కరి దానయ్య, మండల పార్టీ అధ్యక్షులు అగ్గున సూర్యరావు, వైస్ ఎంపిపి సీర ప్రసాద్, ఎంపిడివో తిరుమలరావు, జెడ్‌పిటిసి ప్రతినిధి సవర బాలక్రిష్ణ, కిశోర్, పలాస పిఎసిఎస్ అధ్యక్షులు పైల చిట్టి, ఎంపిపి ప్రతినిధి ఉంగ సాయిక్రిష్ణ, ఉపసర్పంచ్ రమేష్, ధర్మారావులు పాల్గొన్నారు.

పోలిసెట్‌లో శ్రీకర్‌కు 16వ ర్యాంక్

విశాలాంధ్ర-కాశీబుగ్గ/వజ్రపుకొత్తూరు: రాష్ట్ర ప్రభుత్వం శనివారం విడుదల చేసిన పాలిటెక్నికల్ పరీక్షా ఫలితాల్లో కాశీబుగ్గకు చెందిన యుటిఎఫ్ నాయకులు ఉపాధ్యాయులు లఖినాన వెంకటాచలం కుమారుడు శ్రీకర్ కశ్యప్ రాష్ట్ర స్థాయిలో 120 మార్కులకు గాను 119 మార్కులు తెచ్చుకొని 16వ ర్యాంక్ సాధించారు. శ్రీకర్ పదో తరగతి పశ్చిమగోదావరి జిల్లా వెలివెన్నులో గల ప్రైవేటు పాఠశాలలో సిబిఎస్ఇలో పదో తరగతి చదువుకొని 85శాతం మార్కులు సాధించారు. అలాగే వజ్రపుకొత్తూరు మండలం మర్లపాడు గ్రామానికి చెందిన దట్టి హర్షవర్ధన్ 93 మార్కులు తెచ్చుకొని 1622 ర్యాంక్ సాధించారు. పదో తరగతిలో 580 మార్కులు తెచ్చుకున్నారు. సందిప్ సాయి 3061, దిలీప్‌కు 3923, సాయి లిఖిత 4171 ర్యాంక్‌లు సాధించారని, 6వేల లోపు ర్యాంక్‌లు 8 మంది విద్యార్థులు సాధించడం పట్ల అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు. పూండిగోవిందపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలిసెట్, ఎ.పి ఆర్.జె.సిపై విద్యార్థులకు శిక్షణ ఇవ్వడంతో మంచి ఫలితాలు సాధించామని అధ్యాపకులు రూప్‌సుందర్, ఉమారావు, రాంబాబు, తిరుపతిలు తెలిపారు. విద్యార్థులకు ర్యాంక్‌లు రావడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ రమేష్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగరాజులు ఆనందం వ్యక్తం చేశారు.

వాలంటీర్లు 'సంక్షేమ' సారథులు

మాజీ డిప్యూటీ సిఎం, ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర -నరసన్నపేట: గ్రామ, వార్డు వాలంటీర్లు స్వచ్ఛందంగా పేదలకు సేవ చేస్తున్న సంక్షేమ సారధులని మాజీ డిప్యూటీ సిఎం, ధర్మాన కృష్ణదాస్ అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కృష్ణదాస్ మండలంలో 264మందికి సేవా మిత్ర, 5మందికి సేవా రత్న, ఒకరికి సేవా వజ్ర అవార్డులను ప్రధానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాలంటీర్ల సేవాభావం వలన కులం, మతం, ప్రాంతం, రాజకీయ పార్టీ చూడకుండా అర్హతను ప్రామాణికంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. గత ప్రభుత్వ హాయాంలో జన్మభూమి కమిటీల అరాచకాల వల్ల నష్టపోయిన వారు, నేటి ప్రభుత్వ హాయాంలో అందరికీ ప్రభుత్వ పథకాలు ఇంటికి వెళ్ళి వివక్ష లేకుండా వలంటీర్లు అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వమందించే 25పథకాలకు వాలంటీర్లే బ్రాండ్ అంబాసిడర్లని, డిబిటీ ద్వారా రూ.2.10లక్షల కోట్లు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయటం, దళారీ వ్యవస్థను రద్దు చేయటమేనని అన్నారు. వాలంటీర్ల వ్యవస్థ అంటే చంద్రబాబుకు కడుపుమంట అని, చంద్రబాబు అధికారంలోకి వస్తే, వాలంటీర్ల వ్యవస్థ రద్దు చేసి, జన్మభూమి కమిటీలను తెర మీదకు తెస్తారని, దీనిని ప్రజలు గుర్తించి, వచ్చే ఎన్నికల్లో వైసిపి అధికారంలో వచ్చేందుకు బాధ్యతతో ఆలోచించి, ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్, కరిమి రాజేశ్వరరావు, ఎంపిపి, ఆరంగి మురళీధర్, మేజర్ పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకరరావు, వైసిపి ప్రతినిధులు, చింతు రామారావు, కెసిహెచ్‌బి.గుప్తా, పంగ బావాజీనాయుడు, చీపురు కృష్ణమూర్తి, సురంగి నర్సింగరావు, పాగోటి రాజారావు, పొన్నాన దాలినాయుడు, అవ్వ రవీంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న విద్యా కానుక కిట్ల పరిశీలన

విశాలాంధ్ర-ఆమదాలవలస : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న, ఒకటి నుంచి పదివ తరగతి వరకు బాల బాలికలందరికీ, ప్రభుత్వామే మొత్తము ఖర్చు భరిస్తూ, పిల్లలందరికీ ఉచితంగా జగనన్న విద్యా కానుక కిట్లను అందించ నున్నట్లు మండల విద్యాసంక్షేమాధికారి ఏ.పి.ఎం. పైడి కూర్మారావు తెలిపారు. శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి దుప్పల రామారావు ఆధ్వర్యంలో జగనన్న విద్యా కానుక కిట్ల నాణ్యతను పరిశీలించారు. పిల్లలందరికీ మూడు జతలకు సరిపడా యూనిఫాం క్లాత్, ఒక జాత బూట్లు, రెండు జాతల సాక్షులు, బెల్టు, స్కూల్ బ్యాగ్, తోపాటు పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్స్, నోట్ బుక్స్ జూన్ 12వ తేదీ స్కూలు ప్రారంభం నాటికి పంపిణీ చేయడానికి సిద్ధపరుస్తున్నట్లు వివరించారు. గ్రామీణ ప్రాంతంలో బడి ఈడు గల పిల్లలు అందరినీ తప్పనిసరిగా పాఠశాలకు పంపే ఏర్పాట్లు చేయించాలని తెలిపారు. గత ఏడాది ప్రీ స్కూల్, అంగ న్వాడీ కేంద్రాల్లో నమోదయి ఉన్న పిల్లలందరినీ ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మి షన్లు అయ్యే విధంగా చూడాలన్నారు. బడికి పిల్లలను పంపిస్తున్న అర్హత గల ప్రతి తల్లి ఖాతాకు, ఈ ఏడాది నాలుగవ విడత జగ నన్న అమ్మవడి పథకం ద్వారా 15 వేల రూపాయలు ప్రభుత్వం జమ చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ శైలజ, చంద్రకళ, జ్యోతి, ధనలక్ష్మితోపాటు ఎం.ఐ.ఎస్. కో ఆర్డినేటర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -శ్రీకాకుళం టౌన్: గ్లోబల్ స్టార్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ 40 వ జన్మదిన సందర్భంగా సేవా కార్యక్రమంలో భాగంగా శ్రీకాకుళం జిల్లా ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షులు స్టేట్ వైడ్ కన్వీనర్ దుంగ శ్రీధర్, నగర ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షులు, కళ్యాణ్ రామ్ ఫ్యాన్స్ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు స్టేట్ వైడ్ కళ్యాణ్ రామ్ ఫ్యాన్స్ కన్వీనర్ బుర్రి మధు అధ్వర్యంలో నగరంలో గల ఎస్‌వీసీ థియేటర్ లో యంగ్ టైగర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మఖ్య అతిథిగా మాజీ మంత్రి గుండ అప్పల సూర్యనారాయణ విచ్చేసి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ముందుగా అప్పల సూర్యనారాయణ యంగ్ టైగర్ ఎన్టీఆర్ బర్త్ డే కేక్ కట్ చేసి అబిమానుల కు మిఠాయిలు పంచిపెట్టారు, యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించిన సింహాద్రి సినిమా జిల్లా ఎన్టీఆర్ ఫ్యాన్స్, నగర ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్వర్యంలో ఎస్‌వీసీ థియేటర్ లో అబిమానులు కు ప్రదర్శించారు. అప్పల సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో ఆర్ఆర్ఆర్ చిత్రం ద్వారా ఎన్టీఆర్ పేరు తెచ్చుకొని తాతకు తగ్గ మనవడు అనిపించుకున్నారని ఆయనకు జన్మదినము సందర్భముగా శుభాకంక్షలు తెలియ జేశారు. అనంతరం జిల్లా ఎన్టీఆర్ ఫ్యాన్స్ శ్రీకాకుళం నగర ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సీనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షులు బరాటం ఉదయ్ శంకర్ గుప్త, గుత్తు చిన్నారావు , యంగ్ టైగర్ ఎన్టీఆర్ అభిమానులు బరాటం ఉదయ్ శంకర్ గుప్త, గుత్తు చిన్నారావు, బరారంఉమ్మిడి వరపు గంగరాజు అందవరపు శ్రీను, సురిసెట్టి ఈశ్వర రావు, మట్ట రాజు, అన్నెపు ధనుంజయ్, ముద్ద మధు, బచ్చు కోటిరెడ్డి, చెన్న రమణ, వివేకానందరెడ్డి, ఉమ్మిడివరపు ముత్యాలారవు, ఇంటి శంకర్, జల గడుగుల తిరుమల ఇంటి బాలకృష్ణ, ఎ. మధు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికి శుద్ధజలం అందిస్తాం

విశాలాంధ్ర -వజ్రపుకొత్తూరు : ఉద్దాన ప్రాంతంలో ప్రతి గ్రామంలో నివసిస్తున్న ప్రజలకు శుద్ధజలం అందిస్తామని ఎంపిపి ప్రతినిధి ఉప్పరపల్లి నీలవేణి ఉదయ్‌కుమార్ అన్నారు. శనివారం 700 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న శుద్ధజల ప్లాంట్‌లో భాగంగా మండలం నువ్వలరేవు గ్రామంలో మంచినీటి సరఫరా పైపులైన్ పనులకు ఆమె భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్దాన ప్రాంతంలో కిడ్నీ రోగుల అధికమవుతున్నారని, వారిని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు శుద్ధజలం అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి, రాష్ట్ర మంత్రి డా.సీదిరి అప్పలరాజు కృషి ఫలితంగా 700 కోట్ల రూపాయలతో మంచినీటి పథకంను రూపకల్పన చేశారని అన్నారు. ప్రతి గ్రామంలో పైపులైన్ వేసి వాటి ద్వారా ప్రజలకు శుద్ధజలం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎజ్రా, ఉపసర్పంచ్ దేవా, ఇంజనీర్ అధికారి దుర్యోధన, పాలిన శ్రీనివాసరావుతో పాటు ప్రజలు పాల్గొన్నారు.

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని అభినందించిన కృష్ణచంద్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆకుల శేష సాయిని శనివారం శీకాకుళం జిల్లా కుటుంబ న్యాయస్థానం ప్రభుత్వ న్యాయవాది వాన కృష్ణచంద్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా శేషసాయి మాట్లాడుతూ త్వరలో శ్రీకాకుళం జిల్లా పర్యటనకు వస్తామని, బార్ అసోసియేషన్ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. న్యాయవాదుల అభ్యున్నతికి, సంక్షేమానికి తమవంతు సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ముందుగా కృష్ణచంద్ పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు.

జనసేన నాయకుడిని కోరాడ సర్వేశ్వరరావు పరామర్శ

విశాలాంధ్ర-అరసవల్లి : నియోజకవర్గం శ్రీకాకుళం టౌన్ జన సైనికుడు ముంగి జగదీష్ గత కొన్నేళ్లుగా గొంతు సమస్యతో బాధపడుతున్నాడు. కొన్ని రోజుల క్రితం ప్రభుత్వ హాస్పిటల్‌లో గొంతు ఆపరేషన్ జరిగింది. జన సైనికులు ద్వారా విషయం తెలుసుకున్న శ్రీకాకుళం జనసేన ఇన్‌ఛార్జి కోరాడ సర్వేశ్వరా రావు, పార్టీ క్రియాశీల నాయకులతో ముంగీ జగదీష్ ని కలిసి పరామర్శించి, అక్కడి వైద్య సిబ్బంది తో క్షేమ సమాచారం ఆరోగ్యపరిస్థితిని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో శ్రీకాకుళం నియోజక వర్గం ఇన్‌ఛార్జి కోరాడ సర్వేశ్వరా రావు, శ్రీకాకుళం రూరల్ అధ్యక్షుడు టీకెఆర్, జన సేన నియోజక వర్గ నాయకుడు బమ్మిడి సిద్దు, జన సైనికులు భార్గవ్, సంతోష్, సుజిత్ తోటి జన సైనికుడు ముంగి జగదీష్ పరామర్శించిన వారిలో ఉన్నారు.

శ్రేయామిశ్రాకు నాట్య పరిమళ బిరుదు ప్రదానం

విశాలాంధ్ర -పాతపట్నం : విశాఖపట్నం అల్లూరి విజ్ఞాన కేంద్రం ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన వేసవి నృత్య సమ్మేళనం 2023 కార్యక్రమంలో పాతపట్నం హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన శ్రేయ మిశ్రా కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించారు. అమె నాట్యానికి గాను శ్రేయకు "నాట్య పరిమళ "బిరుదు తో పాటు మెమెంటుతో సత్కరించారు. ఆమె భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ముఖ్య అతిథి గా హాజరైన డాక్టర్ పనుమర్తి వెంకటరమణ ఆశీర్వ దించారు. చిరంజీవ శ్రేయతోపాటు అమెకు నాట్యం లో మెలువకలు నేర్పిన గురువు అర్చన ఉష్శ్రీ కి ' శివ మంజరి" అనే బిరుదు తో పాటు దుస్సాలువాతో ఘనంగా సత్కరించి మెమెంటో అందించారు. ఈ కార్యక్రమంలో అతిథి డాక్టర్ తాళ్లపాక సందీప్ కుమార్, నిర్వాహకులు జీ కనకమహాలక్ష్మీ, ఎల్ ఇంద్రాణి నరేంద్రలు పాల్గొన్నారు.

గ్రేవ్ కేసులు దర్యాప్తు వేగవంతం

- గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట
- జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక.

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: తీవ్రమైన(గ్రేవ్) నేరాలులో సమగ్రమైన దర్యాప్తుతో కేసులు వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా ఎస్పీ జి.ఆర్. రాధిక పోలీసు అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులతో జిల్లాలో నమోదైన గ్రేవ్, ఎస్సి,ఎస్టి, పోక్సో, అత్యాచార తదితర కేసులు, దర్యాప్తు, అస్తి సంబంధిత నేరాలలో రికవరీ, ముద్దాయిలు అరెస్టులపై సబ్ డివిజన్, సర్కిల్ వారీ పోలీసు అధికారులతో ఎస్పీ సమీక్ష నిర్వహించి ప్రాపర్టీ,గ్రేవ్ నేరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పలు కీలక అంశాలపై దిశ నిర్దేశాలు చేశారు. ఈమేరకు కేసులు పూర్వపరాలపై ఆరా తీసి, ఎస్పీ అధికారులతో మాట్లాడుతూ హత్య కేసులు, పోక్సో, రేప్ కేసులు, క్రైమ్ అగనెస్ట్ ఉమన్, ప్రాపర్టీ కేసులు నియంత్రణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నేర నివారణ కొరకు సబ్ డివిజన్ స్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. నైట్ బీట్స్ భలోపేతం చేసి అధికారులు తరువుగా తనిఖీలు నిర్వహించాలని పేర్కొన్నారు. కేసుల ఛేదింపునకు, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. దర్యాప్తు వేగవంతం చేసి కోర్టులో అభియోగ పత్రాలు వీలైనంత వేగంగా దాఖలు చేయాలని సూచించారు. నేరాల నివారణ, నేరస్తులను గుర్తించడానికి సీసీ కెమెరాలు ఎంతో దోహద పడతాయని, కావున అన్ని ముఖ్య కూడళ్లు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలలో, షాపింగ్ కాంప్లెక్స్, బ్యాంక్ లు,వ్యాపార సముదాయాల, దేవాలయాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్సి, ఎస్టి కేసుల్లో దర్యాప్తు, కేసు ఫైల్ నిర్వహణ, సాక్షులు విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేయాలని ఎస్పీ స్పష్టం చేశారు.

- గంజాయి రవాణా అడ్డుకట్టు వేయాలి.. జిల్లాలో గంజాయి అక్రమ రవణను అడ్డుకట్టు వేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను సూచించారు. ఈ క్రమంలో వాహనాల తనిఖీలు విరుద్ధంగా చేపట్టలన్నారు. ట్రాన్స్పోర్ట్, పార్సెల్ సర్వీస్ నిర్వాహకులకు నోటీసులు జారీ చేసి ప్రతి లగేజ్ ను క్షుణ్ణంగా పరిశీలించాలని, ప్రైవేట్ వాహనాలు, రైల్వే, బస్ స్టేషన్లో నిరంతరం వాహనాలు తనిఖీ చేసి గంజాయి అక్రమ రవాణా,విక్రయాలు పూర్తిస్థాయిలో నిర్మూలించాలని ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో ఆదనపు ఎస్పీ టిపి విఠలేశ్వర్, డిఎస్పీలు డి.బాల చంద్ర రెడ్డి, వై. శృతి,జి.నాగేశ్వర రెడ్డి,ఎస్ వాసుదేవ్,ఎస్. బాల రాజు,జిల్లా వ్యాప్తంగా ఉన్న సర్కిల్ ఇన్స్పెక్టర్స్ పాల్గొన్నారు.

ముగిసిన కొబ్బరి రైతుల శిక్షణ

విశాలాంధ్ర-ఆముదాలవలస: కృషి విజ్ఞాన కేంద్రం ఆముదాలవలస ఆధ్వర్యంలో ఆరు రోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో కొబ్బరి చెట్లు ఎక్కే విధానం, సాంకేతిక పరిజ్ఞానం తో సులభంగా కాయలు తుంచే విధానంపై వృత్తి శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. కొబ్బరి అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆరు రోజులుగా చెట్లు ఎక్కటం, కొబ్బరి పంటలో యాజమాన్య పద్ధతులు, కొబ్బరి సాగు, చీడపీడల నివారణ వంటి అంశాలపై ఆరు రోజులు పాటు శిక్షణ అందించారు. శిక్షణ పొందిన అనంతరం ఆర్థిక సెక్యూరిటీ అంశాలపై కూడా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె భాగ్యలక్ష్మి, ఉద్యానవన శాస్త్రవేత్త డాక్టర్ వి హరికుమార్ వివరించారు. శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లతోపాటు చెట్లెక్కే పరికరాలను కూడా అందించారు. రఘు శ్రీను ట్రైనర్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 20 మంది యువ రైతులు పాల్గొన్నారు.

అకాల వర్షాలతో ఇటుకుల తయారీకి నష్టం

విశాలాంధ్ర-జలుమూరు: వేసవికాలంలో కురుస్తున్న అకాల వర్షాలు కారణంగా ఇటుకల తయారీదారులకు నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జలుమూరు మండలం చల్లవానిపేట, కొమనాపల్లి, అల్లాడ, తిమడాం, కరకవలస, నగరికటకం, లింగాలవలస తదితర ప్రాంతాల్లో ఇటుకల తయారీదారులు ఉన్నారు. వర్షాల కారణంగా ఇటుకల తయారీకి నష్టం ఏర్పడుతుందని చెబుతున్నారు. ఈ ఏడాది వేసవి కాలంలో అడపా దడపా వర్షాలు కురుస్తూనే ఉన్నందున

ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన ఉండాలి

జూనియర్ సివిల్ జడ్జి ఎస్ మణి

విశాలాంధ్ర-ఆముదాలవలస : ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అప్పుడే తమ విలువైన సమయం ఆదావుతుందని ఆముదాల వలస జూనియర్ సివిల్ జడ్జి ఎస్ మణి అన్నారు. శనివారం పొన్నంపేటలో బార్ కౌన్సిల్ అధ్యక్షులు కనితి విజయలక్ష్మి బాయ్ అధ్యక్షతన జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడారు. గ్రామాల్లో అంతా కలిసికట్టుగా ఉండాలని, అక్కడ సంభవించిన సమస్యను చట్టంపై అవగాహన ఉంటే అక్కడే గ్రామ పెద్దల సహకారంతో పరిష్కరించుకోవచ్చని తెలిపారు. క్షణికావేశంతో తగాదాలు పెట్టుకుని మీ విలువైన సమయాన్ని వృధా చేసుకోరాదని అన్నారు. ఆవేశంలో చేసిన తప్పులు కారణంగా కోర్టులు చుట్టూ తిరగడంతో సమయంతో పాటు డబ్బు కూడా వృధా అవుతుందని వివరించారు. ఎప్పటికైనా గ్రామంలో ఏవైనా చిన్న చిన్న తగాదాలు ఉంటే లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చాపర రమేష్, బురెల్లి సీతారాం, చింతాడ సత్యనారాయణ, కింతలి త్రినాధరావు, తమ్మినేని అన్నమ నాయుడు, హనుమంతు అచ్చం నాయుడు, ప్రసాద్ రావులతో పాటు సర్పంచ్ చల్ల ఉష గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పాలీసెట్ ఫలితాలు విడుదల

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహించిన పాలిసెట్ ఫలితాలు శనివారం విడుదలయ్యాయి. ఈనెల 10వ తేదీన జిల్లాలో 32 కేంద్రాల్లో సెట్ నిర్వహించగా 11,198 మంది హాజరయ్యారు. ఇందులో 9705 మంది ఉత్తీర్ణులై 86.67 ఉత్తీర్ణత శాతం నమోదయింది. జిల్లాలో ఎచ్చెర్ల మండలం గ్రామానికి చెందిన బుడుమూరు విక్రం రాజా 120 మార్కులకు 119 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 37వ ర్యాంకు సాధించాడు. అలాగే రాజాం పట్టణానికి చెందిన చరణ్ తేజ్ 80 వ ర్యాంకు, సోంపేట మండలం బారువా గ్రామానికి చెందిన దున్న వెంకట సత్య వరప్రసాద్ 124 ర్యాంకు సాధించాడు.

పేదలను అవమానించడమే వైసీపీ ధ్యేయం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: సెంటు భూమిలో ఇళ్ళు కట్టడం అంటే పేదలను అవమానిచడమేనని, పేదల కోసం ప్రశ్నించి పోరాడే చంద్రబాబు నాయుడు ని అవమానిస్తే అది పేద, బడుగు, బలహీన వర్గ ప్రజలను అవమానించినట్టేనని నగర తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మాదారపు వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పేదలంటే ప్రేమాభిమానాలు లేని పార్టీ వైసీపీ అని, కనీసం వారి కష్టాలు, కన్నీళ్లు, తీర్చకుండా 'పేరుకు సెంటు భూమి లో ఇళ్ళు అంటారు గానీ అవన్నీ వారి స్వార్థం ప్రయోజనాలకు ఉపయోగపడివేనని పేదోళ్ల ను పట్టించుకోని ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని అన్నారు. తెలుగుదేశం పార్టీ హయంలో చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి గా కార్పొరేట్ స్థాయి లో పేద మధ్య తరగతి ప్రజలు కోసం గొప్పగా నిర్మించిన ఇళ్ళు టిడ్కో ఇళ్ళు అని, ఎందుకు పనికిరాని సెంటు స్థలం ఇచ్చి గొప్ప ప్రచారాలు చేస్తున్నారని, ప్రజలు ఈ రెండింటికీ తేడాలు గమనిస్తున్నారని అన్నారు. 2019 లో వైసీపీని అధికారంలోకి తేవడానికి, రావడానికి ఏ వర్గాలు అయితే ఎక్కువగా శ్రమించి కృషి చేశాయో వారందరిని ఈ ప్రభుత్వం కనీసం పట్టించుకోకుండా వారి వేదనలు, శోధనలు, బాధలు పట్టించుకోకుండా అన్ని విధాలుగా తీవ్రంగా ఇబ్బందులు పెడుతుందని వారి నమ్మకాన్ని, విశ్వాసాన్ని వమ్ము, చేసి మోసం చేసి అన్ని రకాలుగా వేదిస్తున్న ఈ ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికలలో ఘోరం గా ఓడించడానికి సిద్ధంగా ఉన్నారని వెంకటేష్ అన్నారు. తెలుగుదేశం పార్టీ ను జిల్లాలో అన్ని స్థానాలలో, రాష్ట్ర వ్యాప్తంగా భారీ మెజారిటీ తో 160 స్థానాలలో గెలిపించడం ఖాయమని, మళ్లీ నాలుగవ ఈసారి రాష్ట్ర ముఖ్య మంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ని ప్రజలు ఎన్నుకోవడం ఖాయమని, ప్రజాగ్రహం, వ్యతిరేకత అంతటి తీవ్ర స్థాయిలో ఈ వైసీపీ పార్టీ పై, ప్రభుత్వంపై ఉందని వెంకటేష్ తెలిపారు.

విక్రం రాజాకు 37వ ర్యాంకు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : మండలంలోని అల్లినగరం గ్రామానికి చెందిన బుడుమూరు విక్రమ్ రాజా పాలిసెట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో సత్తా చాటాడు. ఈ విద్యార్థికి పాలిసెట్లో 120 కి 119 మార్కులు పొంది 37వ ర్యాంకు సాధించాడు. ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో 591 మార్కులు సాధించిన విక్రమ్ రాజా ఒకటి నుంచి ఏడవ తరగతి వరకు అల్లినగరంలోని శివ శివాని స్కూల్లో 8 నుంచి 10వ తరగతి వరకు శ్రీ చైతన్య స్కూల్ (శ్రీకాకుళం)లో చదివాడు. ఈ విద్యార్థి తండ్రి సోమరాజు లావేరు మండలం చిన్నయ్యపేట ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా విక్రమ్ రాజా మాట్లాడుతూ ఇంటర్మీడియట్ అనంతరం ఐఐటి పూర్తి చేసి ఉత్తమ ఇంజనీర్ కావాలనేదే తన ఆకాంక్ష అని చెప్పాడు.

విద్యుత్ చార్జీలు పెంపుతో వినియోగదారులు కుదేలు



విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: సెకీ ఒప్పందం ద్వారా రూ.20వేల కోట్లు విద్యుత్ వినియోగదారులపై రాష్ట్ర ప్రభుత్వం భారం వేస్తోందని మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి ఆరోపించారు. ఈ మేరకు శనివారం ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా గుండ లక్ష్మీదేవి మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పలు మార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై విద్యుత్చార్జీలు బాదుడే.. బాదుడు భారంవేసిందని ఆరోపించారు. 2014లో 22.5 మిలియన్ యూనిట్ల లోటుతో నవ్యాంధ్ర ప్రదేశ్ ప్రస్థానం మొదలైందని 9529 మెగా వాట్ల సామర్థ్యాన్ని చంద్రబాబునాయుడు ప్రభుత్వం 2018 నాటికి 19080 మెగా వాట్లకు పెంచి రాష్ట్రానికి మిగులు విద్యుత్ అందించారని గుండ లక్ష్మీదేవి గుర్తు చేశారు. వైకాపా పాలనలో అందుకు భిన్నంగా కృత్రిమ కొరత సృష్టిస్తూ కమీషన్ల కోసం రూ.20 వేల కోట్లు వినియోగదారులపై భారం వేస్తున్నారని ఆమె ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క పైసా కూడా విద్యుత్చార్జీలు పెంచకుండా కరెంటు కోతలు లేని పాలన సాగిస్తే వైకాపా పాలనలో నాలుగేళ్లలో ఎనిమిది లక్షలు మాత్రమే విద్యుత్ కనక్షన్లు ఇచ్చారని చంద్రబాబు సామర్థ్య పాలనకు నాటి విద్యుత్ పంపిణీలో తీసుకొచ్చిన సంస్కరణలేనని ఆమె స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి పెంచిన విద్యుత్ చార్జీల భారం తగ్గించాలని డిమాండ్ చేశారు.

ఘనంగా ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : స్థానిక జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల సంఘం ఆధ్వర్యంలో శనివారం నందమూరి తారకరామారావు జన్మదినోత్సవ వేడుకలను ఫాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొరాయి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక థియేటర్‌లో సింహాద్రి మూవీ స్పెషల్ షోను కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కాళ్ళ జయదేవ్ తన బృంధంతో కలిసి ఈ కార్యక్రమాల్లో పాల్గొనగా అందరూ కలిసి జన్మదినోత్సవ కేక్ కట్ చేసి ఉత్సాహంగా జరుపుకున్నారు.

శ్రీకాకుళం పేదల డాక్టర్‌కు డాక్టరేట్

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : సమాజ హితమే తన అభిమతంగా అనేక సేవా కార్యక్రమాలు చేసి అందరితో పేదల డాక్టర్ అనిపించుకున్న శ్రీకాకుళానికి చెందిన ఇంజరాపు మోహనరావు చేసిన సేవలకుగానూ విశాఖపట్నం సెయింట్ పాల్స్ థియోలాజికల్ కళాశాల డైరెక్టర్ రెవ.. డాక్టర్ కెవిఎన్ పాల్ గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. శనివారం సెయింట్ పాల్స్ థియోలాజికల్ కళాశాల కళాశాల స్నాతకోత్సవ కార్యక్రమంలో భాగంగా పబ్లిక్ లైబ్రరీ, ద్వారకా నగర్, విశాఖపట్టణం నందు ఇంజరాపు మోహనరావుకు డాక్టరేట్ ప్రధానం చేసి సత్కరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రెవ.. డాక్టర్ కెవిఎన్ పాల్ మాట్లాడుతూ కోవిడ్ సమయంలో మానవాళికి కోవిడ్ మహమ్మారి నుంచి ప్రజలను రక్షించేందుకు మోహనరావు తన స్థాయిలో విశేషంగా కృషి చేసారని, ఆయన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును ప్రదానం చేసినట్లు తెలిపారు. అనంతరం మోహనరావు మాట్లాడుతూ డాక్టరేట్ రావటం ఆనందంగా ఉందని, ఈ డాక్టరేట్ నా బాధ్యతను మరింత పెంచిందని, నాకు సహాయ సహకారాలు అందజేసిన ప్రతీ ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డా. కే.వి.ఎస్ పాల్, చీఫ్ గెస్ట్ ప్రొఫెసర్. టి. శోభారాణి, గెస్ట్ ఆఫ్ హానర్ డా. గొండు సీతారాం, స్పీకర్ డా. వి. స్టీవెన్, ప్రెసిడెంట్ డా. ఎస్. దేవ ప్రసాద్, డాక్టరేట్ గ్రహీత డా. ఇంజరాపు మోహన రావు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వివక్షత లేకుండా పథకాలు

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : రాష్ట్రంలో అన్ని వర్గాల అభ్యున్నతికి సంక్షేమ పాలన అందివ్వడమే ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ముఖ్య ఉద్దేశమని వై.సి.పి నియోజకవర్గ ఇన్‌చార్జి పిరియా సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావు, మున్సిపల్ ఛైయిర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, ఎమ్పీపి బోర పుష్పలు అన్నారు. స్థానిక ఆర్జే ఫంక్షన్ హాల్‌లో శనివారం ఏర్పాటు చేసిన వాలంటీర్లవకు వందనం కార్యక్రమానికి రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ ఛైర్మన్ దుక్క లోకేశ్వర రావు, సీడ్ ఏపి ఛైర్మన్ సాడి శ్యామ్ ప్రసాద్, జెడ్పీటీసి ఉప్పాడ నారాయణమ్మ తదితరులతో కలిసి పాల్గొని మాట్లాడుతు ఎలాంటి వివక్షకు, అవినీతికి తావు లేకుండా పూర్తి పారదర్శకంగా ప్రజల ఇంటి ముంగిటకే ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలన్న ఉత్తమ లక్ష్యంతో సీఎం గ్రామ, వార్డు సచివాలయాలను, వాలంటీర్ల వ్యవస్థను అమల్లోకి తెచ్చారని అన్నారు. రాష్ట్రంలో 15,004 గ్రామ, వార్డు సచివాలయాలకు అనుబంధంగా 2.66 లక్షల వాలంటీర్లను నియమించి, వాలంటీర్లు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా అంకిత భావంతో పని చేస్తు వివత్కర పరిస్థితుల్లో, ప్రకృతి వైపరిత్యాలాలో, కరోనా కష్టకాలంలో పని చేయడం గొప్ప విషయమని నియోజకవర్గ సమన్వయ కర్త పిరియా సాయిరాజు అన్నారు. ప్రస్తుతం ఏ చిన్న కష్టం ఎదురైనా గ్రామ, వార్డు స్థాయిల్లో మొదట ప్రజలకు గుర్తుకొచ్చేది వాలేంటీర్లే అనడం అతిశయోక్తి కాదని, గత మూడేళ్ళ కాలం నుండి వాలేంటీర్లు చేస్తున్న సేవలను గుర్తించి, వారిని మనస్ఫూర్తిగా అభినందించే సదుద్దేశ్యంతోనే సన్మాన కార్యక్రమం తలపెట్టడం జరుగుతుందని తెలిపారు. గత ఫిబ్రవరి నుండి నేటి జనవరి వరకు నిర్విఘ్నంగా పనిచేస్తూ, ఎటువంటి వ్యతిరేక పిర్యాదులు లేని వాలంటీర్లను సేవా వజ్ర, సేవా రత్నా, సేవా మిత్రల పురస్కారాలకు వారి హాజరు శాతం, పింఛన్ల పంపిణీ, ఇతర సంక్షేమ పథకాల అమలులో కనబర్చే ప్రతిభ, గడప-గడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో వారు పోషించిన క్రియాశీలక పాత్ర, వారి పరిదిలో గల 50 కుటుంబాలలో లబ్దిదారుల సంతృప్తి స్థాయి సర్వే మొదలగు అంశాల ఆదారంగా ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. సేవావజ్రలకు రూ.30,000/-లు, సేవా రత్నాలకు రూ.20,000/-లు, సేవా మిత్రాలుకు రూ.10,000/-లు చొప్పున నగదు పురస్కారాలను అతిధుల చేతుల మీదుగా అందజేసారు. డి.సి.ఎం.ఎస్ ఛైయిర్‌పర్సన్ సల్లా సుగుణ, నియోజకవర్గ స్థాయి జె.సి.ఎస్ ఇన్‌చార్జ్‌లు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎమ్పీటీసీలు, వైస్ చైర్మన్లు, వైస్ ఎంపీపీలు, పి.ఏ.సి.ఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, నియోజకవర్గం వైఎస్ఆర్సీపి ముఖ్య నాయకులు.

వాలంటీర్లు దిశ నిర్దేశకులు

- మాజీ డిప్యూటీ సిఎం ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర-పోలాకి: వాలంటీర్లు స్వచ్ఛందంగా పేదలకు సేవ చేస్తున్న సంక్షేమ దిశ నిర్దేశకులని మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ కొనియాడారు. పోలాకి మడలపరిషత్ కార్యాలయంలో శనివారం సాయంత్రం జరిగిన వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సేవ మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డులను ఈ సందర్భంగా ప్రధానం చేశారు.అనంతరం కృష్ణదాస్ మాట్లాడుతూ వాలంటీర్ల సేవాభావం వల్ల కులం, మతం ప్రాంతం చూడకుండా అర్హత మాత్రమే ప్రామాణికంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీల అరాచకాల వల్ల జనం నష్టపోయారని.. కానీ ఇప్పుడు మాత్రం పింఛన్‌తో రేషన్ డోర్ డెలివరీ, బియ్యం కార్డు, ఆరోగ్యశ్రీ కార్డులు అదేలా వాలంటీర్ల సేవలు చేస్తున్నారన్నారు. వివక్షకు చోటు లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలను వాలంటీర్లు అందిస్తున్నారన్నారు. 25 రకాల పథకాలకు వాలంటీర్లే బ్రాండ్ అంబాసిడర్లని.. డీబీటీ ద్వారా రూ.2.10 లక్షల కోట్లు నేరుగా లబ్ధిదారులకు సీఎం జగన్ అందించడంలో వారి పాత్ర మరువలేనిది అన్నారు. ఒకవేళ ఎవరైనా ప్రభుత్వంపై నిందలు వేస్తే నిజాలు చెప్పగలిగిన సత్య సారథులు వాలంటీర్లే అన్నారు. ప్రజలకు మంచి చేస్తున్న ప్రభుత్వంపై కొందరు విమర్శలు చేస్తున్నారని మంచి చేశాం కాబట్టే గడపగడపకు వెళ్లగలుగుతున్నామన్నారు. పేదల ప్రభుత్వంపై గిట్టని వారు తప్పుడు ప్రచారాలు, అబద్ధాలు చెప్తున్నారని.. నిందలు వేస్తున్నారన్నారు. ఇక్కడ పనిచేస్తున్న వాలంటీర్లు ప్రభుత్వ ఉద్యోగులు కారని స్వచ్ఛందంగా మంచి చేయాలి అనే మనస్సు పెట్టి అడుగులు వేస్తున్న మంచి మనుషులని పొగడ్తలు కురిపించారు. ఎవరైనా, ఏదైనా అంటే.. గట్టిగా సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. వాలంటీర్ల వ్యవస్థ అంటే చంద్రబాబుకు కడుపుమంట అన్నారు. చంద్రబాబు ఆపాదించిన దురుద్దేశాలు బాగా గుర్తు పెట్టుకోవాలని.. చంద్రబాబు వాలంటీర్ల వ్యవస్థను రద్దుచేసి.. తిరిగి జన్మభూమి కమిటీలను తెస్తానన్నారని.. కోర్టులకు వెళ్లి.. అడ్డుకునే ప్రయత్నం చేశారన్నారు. గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి తేడా వాలంటీర్లు ప్రజలకు చూపించాలన్నారు. ప్రజలు ఆలోచించేలా చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమం అనంతరం నరసాపురం కోలని పరిధిలో జగన్నా కోలని, గృహప్రవేశాలు కార్యక్రమం లో చంద్రబాబు నాయుడు విమర్శపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్ కరిమి రాజేశ్వరరావు, మండల పరిషత్ ముఖ్య సలహాదారులు ముద్దాడ బైరెగి నాయుడు మండల పరిషత్ సూపరెండెంట్ సూర్యప్రకాష్ కనితి కృష్ణారావు పరిషత్ ఉపాధ్యక్షులు కోట అప్పారావు తాతారావు చింతాడ ఉమామహేశ్వర రావు సర్పంచ్ డి ఆనందరావు చక్రధర్ గురివిల్లి అప్పారావు రెంటికోట త్రినాథరావు పలువురు వాలంటీర్లు సచివాలయం సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

సమాజంలో ప్రమాదకర స్థాయిలో అవినీతి

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: సమాజంలో అవినీతి ప్రమాదకర స్థాయిలోకి చేరుకుందని మాజీ మంత్రి గుండ అప్పల సూర్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు అరసవల్లి తన నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో గుండ అప్పలసూర్యనారాయణ మాట్లాడారు. ఈ నేపథ్యంలో ఎన్నికల్లో డబ్బుల పంపిణీకి తావులేకుండా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న రూ.2 వేల రూపాయల నోట్ల రద్దుతో అవినీతి డబ్బుతో ప్రజలను, ప్రజాస్వామ్య ప్రలోభాలకు గురిచేయకుండా సంస్కరణల రూపాయల నోట్ల రద్దు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నానన్నారు. పెద్దనోట్లకు స్వస్తి చెప్పడంతో చంద్రబాబునాయుడు ఆలోచన ఫలించిందన్నారు. అదే విధంగా ప్రస్తుత రాజకీయాలను చిన్నాభిన్నం చేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థకే మాయని మచ్చగా ఉన్న అవినీతి ఈ దశలో ప్రక్షాళన సంస్కరణల దిశగా ముందడుగు వేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. క్రోని కెప్టెనిజం కారణంగా దుష్ఫలితాలు గుర్తించి జాతీయ స్థాయిలో 2వేల రూపాయల నోట్ల రద్దు అవినీతి రహిత సమాజానికి ఎంతగానో దోహదపడుతుందని ఇదే తరుణంలో ఎన్నికల్లో ప్రజాస్వామ్యం వర్ధిల్లేలా మరిన్ని సంస్కరణలు రావాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.

కలెక్టర్ హామీ నెరవేర్చాలి

విశాలాంధ్ర- ఇచ్ఛాపురం : బహుదానది పరిరక్షణకు జనసేన పిలుపునిచ్చిన కొద్ది రోజులకే నది పై వంతెన కూలిపోయిన దుర్ఘటన చోటు చేసుకోవడం, అదే రోజున జనసేన ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగిందని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి రాజు అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతు వంతెన కూలిన నేపథ్యంతో 3వ తేదీన ధర్నా చేపడుతున్న తమ వద్దకు రాత్రి 9.30గంటలకు తహశిల్దార్ గురుప్రసాద్ టౌన్ , రూరల్ ఎస్సైలతో కలిసి వచ్చి మరునాటి

ఉదయం కలెక్టర్ గారు వస్తున్నారని, సమస్యకు పరిష్కారం లభిస్తుందని, దీక్ష విరమించాలని కోరారని, అనంతరం పరిశీలనకు వచ్చిన జిల్లా కలెక్టర్ తాత్కాలిక రహదారి సౌకర్యం కల్పించడం కోసం 40 లక్షల గ్రాంటు మంజూరు చేసి శరవేగంగా పనులు జరిపిస్తామని హామీ ఇచ్చి నేటికి 17రోజులైన ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్లు పనులు ఉన్నాయని అన్నారు. వైసిపి నాయకుల బృంధం సమక్షంలో జిల్లా కలెక్టర్ 15 రోజులలో బ్రిడ్జి పునరుద్ధరణతో తాత్కాలిక రహదారి కల్పిస్తామని చెప్పారని, జిల్లా కలెక్టర్ హామీ కాగితాలకే పరిమితమైపోకుండా దాన్ని నెరవేర్చేలా అన్ని శాఖలు పని చేయాలని కోరారు. వంతెన పనుల్లో నిర్లక్ష్యాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, మరో వారం రోజులు లోపు యుద్ధప్రాతిపదికన తాత్కాలిక రహదారికి ఏర్పాటు చేస్తూ, శాశ్వతమైన చర్యలకు తక్షణం ప్రభుత్వం పూనుకోవాలని, లేని పక్షంలో ప్రజల తరపున జనసేన పార్టీ పోరాటానికి సిద్ధమవుతుందని తెలిపారు. ఈసమావేశంలో మున్సిపాలిటీ వార్డ్ ఇన్‌ఛార్జ్‌లు దాసరి శేఖర్, రోకళ్ల భాస్కరరావు, పనపాన లింగరాజు, సంతోష్ బిసాయి, రుక్కు ధుర్యోధన్, డోమ్మారు, హేమసుందర్, వాసు, ఢిల్లీ రావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో ప్రవేశానికి ధరఖాస్తులాహ్వానం

విశాలాంధ్ర-సోంపేట : స్థానిక ఎపి మోడల్ స్కూల్‌లో ఇంటర్ ప్రథమసంవత్సరంలో ప్రవేశానికి ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తులు కోరబడుతున్నట్లు ప్రిన్సిపాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతిలో మార్కుల మెరిట్ ద్వారా రిజర్వేషన్ ప్రకారం సీట్లు ఇవ్వబడతాయని తెలిపారు. ఈ నెల 22 నుంచి జూన్ 7 వరకు ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఓసి, బిసి, ఇడబ్ల్యుఎస్ లకు 200 రూపాయలు, ఎస్సీ, ఎస్టీలకు 150 రూపాయలు ధరఖాస్తు రుసుం చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. పురుషోత్తపురం ఆదర్శ జూనియర్ కళాశాలలో బాలికల హాస్టల్ సదుపాయం, సైన్స్ ల్యాబ్‌లు, మినరల్‌వాటర్ సౌకర్యం, విశాలమైన లైబ్రరీ, డిజిటల్ తరగతులు, ఆటస్థలం, అంకితభావం కలిగిన అధ్యాపకులు ఉన్నట్లు తెలిపారు.

వాలంటీర్లకు సత్కారం

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని సిలగాం,

లండారి పుట్టుగ గ్రామ సచివాలయాలలో వాలంటీర్లకు వందనం కార్యక్రమం కవిటి ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా స్థానిక సంస్థల శాసన మండలి సభ్యులు నర్తు రామారావు పాల్గొని ఆయన చేతుల మీదుగా ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లకు సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్దిదారులకు, వారి ఇళ్ల వద్దనే అందించేందుకు గాను, గ్రామ వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఎలాంటి వివక్షలు లేకుండా, అవినీతికి అవకాశం లేకుండా,నేరుగా అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు చేరువ చేస్తున్న గ్రామ వాలంటీర్ల సేవలు వెలకట్టలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.సూర్య నారాయణరెడ్డి, పంచాయతీ కార్యదర్శి మన్మధరావు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

భావనపాడులో వాలంటీర్లకు వందనం కార్యక్రమం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి. ఈ మండలం భావనపాడు సచివాలయం పరిధిలో ఉన్న 20 మంది వాలంటీర్లకు, వాలంటీర్లకు వందనం కార్యక్రమం సర్పంచ్ బుడ్డా మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన వాలంటీర్లకు వందనం కార్యక్రమం పురస్కరించుకొని, సచివాలయం పరిధిలో పనిచేస్తున్న వాలంటీర్లు తమ విధులు నిర్వహించిన క్రమంలో ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు అందించే విధానంలో ముందంజలో ఉన్నారని సర్పంచ్ మోహన్ రెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా భావనపాడు సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న 20 మంది వాలంటీర్లకు అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలోఏ ఎం సి చైర్మన్ ప్రతినిధి పరిపటి మేనకేతనరెడ్డి, ఇన్చార్జ్ ఎంపీడీవో హనుమంతు శశిభూషణరావు, స్థానిక ఎంపీటీసీ బుడ్డా రాజ్యలక్ష్మి, భావనపాడు మత్స్యకార సహకార సంఘం మాజీ అధ్యక్షుడు కారాడ చినబాబు, పాల్గొన్నారు.